బుధవారం 28 మే 2025

# తెలంగాణ గీతం

తెలుగు దినపత్రిక

సంపుటి : 01 • సంచిక : 71 • పేజీలు : 4 • వెల రూ. 4/-

రంగారెడ్డి, నల్గొండ,ఖమ్మం, మెదక్, యాదాద్రిభువనగిరి,సూర్యాపేట,వరంగల్, నాగర్ కర్నూల్, హైదరాబాద్,వికారాబాద్, మహబూబ్నగర్, జనగాం, ములుగు,

**విలేకరులు కావలెను**

రిపోర్టర్లు కావలెను తెలంగాణలో తెలంగాణ గీతం తెలుగు దినపత్రిక కోసం జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు మరియు నియోజకవర్గ మరియు మండలాల వారీగా రిపోర్టర్స్ కావలెను సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 8985188834

## టీపీసీసీలో సామాజిక న్యాయం

# సాధ్యమా?

తెలంగాణలో కుల గణన ఇటీవలే జరిగింది.

ఇది దేశమంతటా అమలు చేయాలని అఖిల భారత కాంగ్రెస్ పార్టీ డిమాండ్

తెలంగాణ మోడల్ అనుసరించి దేశ వ్యాప్తంగా జన గణన సమయంలోనే కుల గణన జరపాలని డిమాండ్

ముందు ససేమిరా అన్న ఎన్డీఏ ప్రభుత్వం జన గణనతో పాటు కుల గణన చేస్తామని చెప్పి ఓ కొత్త రాజకీయ వ్యూహాన్ని ముందుకు తెచ్చింది.

ప్రస్తుతం బీసీ నాయకుడు అయిన బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ ఈ పదవిలో కొనసాగుతున్నారు.

3

*తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు - ఇది తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం వహించే అత్యంత కీలకమైన పదవి. ప్రస్తుతం బీసీ నాయకుడు అయిన బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ ఈ పదవిలో కొనసాగుతున్నారు. వర్కింగ్ ప్రసిడెండ్ లేదా కార్యనిర్వాహక అధ్యక్షులు - పార్టీ అధ్యక్షుడికి పార్టీ కార్యక్రమాల్లో సహాయకారిగా ఉండేందుకు ఈ పదవిని ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుతం నలుగురు వర్కింగ్ ప్రసిడెంట్లను నియమిస్తున్నారు. ఇందులో పార్టీ సీనియారిటీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళ కోటాలను పరిగణలోకి తీసుకుని వర్కింగ్ ప్రసిడెంట్లను పార్టీ నియమిస్తుంది. వైస్ ప్రసిడెంట్స్ లేదా ఉపాధ్యక్షులు - టీపీసీసీలో వర్కింగ్ ప్రసిడంట్స్ తర్వాత కీలక పదవి ఇది. వీరు పార్టీ కార్యకలాపాల్లో కీలక పాత్ర వహిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తారు. అటు పీసీసీ చీఫ్ తో పాటు వర్కింగ్ ప్రసిడెంట్లతో సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలను నిర్వర్తిస్తారు.*



## పాక్‌కు దమ్ము లేదు..

- అందుకే ఉగ్రవాదులను పంపుతోంది
- 1947లో భారతమాత రెండు ముక్కలుగా విడిపోయింది
- ఆ రాత్రే కశ్మీర్ గడ్డపై మొదటి ఉగ్ర దాడి జరిగింది
- ముజాహిదీన్ పేరుతో ఉగ్రవాదుల సహాయం తీసుకుని పాకిస్తాన్ ఇండియాలో కొంత భాగాన్ని స్వాధీనం చేసుకుంది.
- శరీరం ఎంత బలంగా లేదా ఆరోగ్యంగా ఉన్నా.. ఒక ముల్లు(ఉగ్రవాదం) నిరంతర నొప్పిని కలిగిస్తుంది

## ఒకేసారి మూడు నెలల

# సన్న బియ్యం పంపిణీ

- జూన్ ఒకటి నుంచి 30వరకు సరఫరా
- ఐదు జిల్లాల నుంచి బియ్యం దిగుమతి
- ప్రతి నెలా ఇచ్చేది 5,782 మెట్రిక్ టన్నులు
- మూడు నెలల కోటాకు 17 వేల మెట్రిక్ టన్నులు అవసరం
- స్టాక్ నిల్వకు గోదాముల కొరత

**హైదరాబాద్**

ఒకేసారి మూడు నెలల(జూన్, జూలై, ఆగస్టు)కు సంబంధించిన రేషన్ బియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. జూన్ ఒకటి నుంచి ఈ ప్రక్రియ ప్రారంభం కానుంది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అయితే మన రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న నేపథ్యంలో కొంత ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. క్షేత్రస్థాయిలో వచ్చే సమస్యలను అధిగమించి మూడు నెలల కోటా ఒకేసారి ఇచ్చేందుకు జిల్లా అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ విషయమై కలెక్టర్ ప్రతీక్ జైన్, అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ) లింగ్యానాయక్ పౌరసరఫరాల శాఖ అధికారులతో చర్చించారు. అనంతరం క్షేత్రస్థాయి అధికారులు, డీలర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. పంపిణీలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. సాధారణంగా నెలలో 15 రోజులు మాత్రమే బియ్యం పంపిణీ చేసేవారు.. ప్రస్తుతం ఒకేసారి మూడు నెలల కోటా ఇస్తున్నందున దువుతో సంబంధం లేకుండా లబ్ధిదారులు తీసుకెళ్లే వరకు పంపిణీ చేయాలని నిర్ణయించారు. ప్రభుత్వం మూడు నెలల రేషన్ బియ్యం ఒకే నెలలో పంపిణీ చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో పలు సమస్యలు ఎదురుకానున్నాయి. గతంలో కోవిడ్ సమయంలో మాత్రమే ఒకేసారి రెండు నెలల కోటా ఇచ్చారు. ప్రస్తుతం - మిగతా3లో

## జూన్ 2న కవిత కొత్త పార్టీ ప్రకటిస్తారు

- రఘునందన్ రావు జోస్యం
- షర్మిల మాదిరి కవిత పాదయాత్ర చేస్తారన్న రఘునందన్ రావు
- దెయ్యాల మధ్య కవిత పదేళ్లు ఎలా ఉన్నారని ప్రశ్న
- తండ్రీకూతుళ్ల మధ్య మధ్యవర్తులు ఎందుకన్న రఘునందన్ రావు

3

## మోదీ ఎదుగుదలను జీర్ణించుకోలేక పోతున్నారు

- మోదీ పాలనలో 4వ అతిపెద్ద ఎకానమీ దేశంగా ఎదిగింది
- కాంగ్రెస్ మూడుసార్లు ఎన్నికల్లో ఓడిపోయింది
- కుటుంబ కలహాలు, ఆర్థిక సమస్యల నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత లేఖ రాసిందని తెలుస్తోంది
- బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్

## సిందూర్ రేఖ ఎంత ముఖ్యమో ప్రపంచానికి చాటాం

- ఉగ్రవాద నిర్మూలనకు ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉంది
- పహల్గాం ఉగ్రదాడి వెనుక ఎవరున్నా వారిని అంతమొందిస్తాం
- ముష్కరులు ఎక్కడ దాక్కున్నా విడిచిపెట్టే ప్రసక్తి లేదు
- దేశ సాయుధ బలగాలు, పౌరులు, సరిహద్దుల విషయంలో తాము ఎలాంటి రాజీ పడం

## జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను

# ఘనంగా నిర్వహించాలి

- గులాబీ శ్రేణులకు కేటీఆర్ పిలుపు
- పార్టీ పతాకాన్ని ఎగురవేసి, పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించాలి
- పార్టీ సీనియర్ నాయకులు, శ్రేణులంతా పాల్గొనాలని, ప్రజలతో కలిసి అవతరణ వేడుకలు ఘనంగా జరపాలి
- 14 ఏళ్ల అలుపెరగని పోరాటంతో, ఉద్యమ రథసారథి కేసీఆర్ సారథ్యంలో సాధించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలి

# పాక్‌కు దమ్ము లేదు

**గాంధీనగర్:** ప్రధాని నరేంద్ర మోదీ ప్రస్తుతం గుజరాత్ పర్యటనలో ఉన్నారు. మంగళవారం ఆయన గాంధీనగర్‌లోని మహాత్మా మందిర్‌లో రూ.5,536 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడంతో పాటు, పలు అభివృద్ధి పనులను శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ పాకిస్తాన్ తీరుపై దుమ్మెత్తిపోశారు. తాను రెండు రోజులుగా గుజరాత్‌లో ఉన్నానని, ఎక్కడికి వెళ్లినా రెపరెపలాడే త్రివర్ణ పతాకాన్ని చూశానన్నారు. ప్రజల హృదయాల్లో మాతృభూమిపై ఉన్న అపారమైన ప్రేమ, దేశభక్తిని చూశానన్నారు. శరీరం ఎంత బలంగా లేదా ఆరోగ్యంగా ఉన్నా, ఒక ముల్లు(ఉగ్రవాదం) నిరంతర నొప్పిని కలిగిస్తుందని, అందుకే ఆ ముల్లును తొలగించాలని మేము నిర్ణయించుకున్నామన్నారు. 1947లో భారతమాత రెండు ముక్కలుగా విడిపోయింది. ఆ రాత్రే కశ్మీర్ గడ్డపై మొదటి ఉగ్ర దాడి జరిగింది. ముజాహిదీన్ పేరుతో ఉగ్రవాదుల సహాయం తీసుకుని పాకిస్తాన్ ఇండియాలో కొంత భాగాన్ని స్వాధీనం చేసుకుంది. ఆ రోజు ఈ ముజాహిదీన్లను అంతమొందించేందుకు సర్దార్ పటేల్ సలహాను అంగీకరించి ఉంటే, గడచిన 75 ఏళ్లుగా కొనసాగుతున్న ఉగ్రవాద ఘటనలు జరిగేవి కాదని మోదీ పేర్కొన్నారు. పీఓకేను తిరిగి దక్కించుకనేంత వరకు భారత సైన్యం తిరిగి రాకూడదని సర్దార్ పటేల్ కోరుకున్నారు. అయితే ఆయన మాటలను నాడు ఎవరూ అంగీకరించలేదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. దాని ఫలితం 75 ఏళ్లుగా అనుభవిస్తున్నాం. ఇప్పుడు పహల్గామ్ రూపంలో చూశాం. పాకిస్తాన్ తో యుద్ధం జరిగినప్పుడల్లా, భారతదేశ సైనిక శక్తి పాకిస్తాన్‌ను ఓడిస్తూ వచ్చింది. యుద్ధంలో ఏనాటికీ భారత్‌ను ఓడించలేమని పాకిస్తాన్‌కు తెలుసు. అందుకే అది పరోక్ష యుద్ధానికి దిగింది. ఉగ్రవాదులను సిద్ధం చేయడం ప్రారంభించి, వారిని భారతదేశంపైకి ఉసిగొల్పుతోంది. మొన్నటి ఆపరేషన్ సింధూర్‌లో తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను గుర్తించి, 22 నిమిషాల్లో కూల్చివేశాం. అంతా కెమెరా ముందే జరిగింది. మే 6న ఉగ్రవాదుల మృతదేహాలకు పాకిస్తాన్‌లో ప్రభుత్వ గౌరవం లభించింది. వారి శవపేటికలపై పాకిస్తాన్ జెండాలు రెపరెపలాడాయి. అక్కడి సైన్యం వారికి సెల్యూట్ చేసింది. పాకిస్తాన్ పన్నిన యుద్ధ వ్యూహమని ఇది రుజువు చేస్తుందని ప్రధాని మోదీ అన్నారు. ఒకప్పుడు ఉప్పు తప్ప మరేమీ లేని గుజరాత్ నేడు ప్రపంచంలో వజ్రాలకు ప్రసిద్ధి చెందిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. రాష్ట్రంలో జరగాల్సిన అభివృద్ధి కోసం రాబోయే 10 సంవత్సరాలకు మనం ఇప్పటి నుండే ప్రణాళికలు రూపొందించాలి. అప్పటికి గుజరాత్ పారిశ్రామిక, వ్యవసాయం, విద్య , క్రీడా రంగాలలో ఎక్కడికి చేరుకుంటుందో మనం ఒక దార్శనికతను నిర్దేశించుకోవాలని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## సరిహద్దుల్లో ఓ పోస్టుకు 'సింధూర్' పేరు.. బీఎస్ఎఫ్ ప్రతిపాదన

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా ఈ నెల రెండో వారంలో పాకిస్థాన్ లోని, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం 'ఆపరేషన్ సింధూర్ పేరుతో మెరుపుదాడులు చేసింది. ఏకంగా 9 ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసి, 100 మందికిపైగా ఉగ్రవాదులను మట్టుబెట్టింది. ఈ నేపథ్యంలో భారత సైన్యం తెగువకు గుర్తుగా సాంబా సెక్టార్‌లోని ఓ పోస్టుకు 'సింధూర్' పేరు పెట్టాలని భారత సరిహద్దు భద్రతా దళం ప్రతిపాదించింది. మే 10న సరిహద్దు ప్రాంతాల్లో పాకిస్థాన్ జరిపిన కాల్పుల్లో అమరులైన మరో ఇద్దరి పేర్లను కూడా పరిశీలించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. మే 10న పాక్ జరిపిన కాల్పుల్లో ఇద్దరు బీఎస్ఎఫ్ జవాన్లు, మరో భారత సైనికుడు మరణించారని బీఎస్ఎఫ్ ఐజీ శశాంక్ ఆనంద్ తెలిపారు. 'మే 10న మా పోస్టులను లక్ష్యంగా చేసుకుని పాకిస్థాన్ డ్రోన్ దాడులకు పాల్పడింది. బీఎస్ఎఫ్ దళాలు వాటిని సమర్థంగా ఎదుర్కొంటున్న క్రమంలో బృందంలోని బీఎస్ఎఫ్ సబ్-ఇన్‌స్పెక్టర్ మహ్మద్ ఇంతియాజ్, కానిస్టేబుల్ దీపక్ కుమార్ ప్రాణాలు కోల్పోయారు. కాబట్టి సరిహద్దులోని పోస్టులకు వారి పేర్లను పరిశీలించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరాం' అని శశాంక్ చెప్పారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో బీఎస్ఎఫ్ మహిళా సిబ్బంది ఎంతో తెగువతో ఫార్వర్డ్ పోస్టులపై పాక్‌తో పోరాడారని శశాంక్ ప్రశంసించారు. అసిస్టెంట్ కమాండెంట్ నేహా భండారి నేతృత్వంలో మహిళా బీఎస్ఎఫ్ కానిస్టేబుళ్లు పాక్ డ్రోన్‌లను సమర్థవంతంగా తిప్పి కొట్టారని తెలిపారు. మరోవైపు భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు చల్లారడంతో ఉగ్రవాదులు భారత్‌లో చొరబాటుకు ప్రయత్నిస్తున్నారని.. పాక్ ఆక్రమిత కశ్మీర్ వెంబడి వారు చొరబడే అవకాశం ఉందని నిఘా వర్గాలు పేర్కొన్నట్లు చెప్పారు. కాబట్టి భద్రతా దళాలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# పార్టీకి తలనొప్పిగా మారిన లాలు కొడుకు

**పాట్నా :** ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ తన పెద్ద కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్‌ను పార్టీ నుంచి అలాగే కుటుంబం నుంచి కూడా బహిష్కరించారు. ఆయనపై ఇంత కఠిన నిర్ణయం తీసుకోవడానికి గల కారణాలు ఏంటో ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.. నిజానికి, తేజ్ ప్రతాప్ యాదవ్ తన ప్రత్యేకమైన వేశధారణ, పూజా ఆచారాలు, వివాదాస్పద వ్యాఖ్యలపై బిహార్ మీడియాలో తరచు నిలుస్తుంటారు. కొంతకాలం క్రితం ఈ సంవత్సరం హోలీ రోజున, తేజ్ ప్రతాప్ యాదవ్ తన బాడీగార్డ్‌ను హోలీ మిలన్ సందర్భంగా యూనిఫాంలో డ్యాన్స్ చేయమని ఆదేశించడం తీవ్ర వివాదాస్పదమైంది. ఈ అంశం బిహార్ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించింది.ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ సీనియర్ సహాయకుడు జగదానంద్ సింగ్‌తో తేజ్ ప్రతాప్‌కు విభేదాలు ఉన్నట్లు సమాచారం. నిజానికి నాలుగు సంవత్సరాల క్రితం తేజ్ ప్రతాప్ యాదవ్ రాష్ట్రీయ జనతాదళ్ ప్రముఖ నాయకుడు, బీహార్ రాష్ట్ర అధ్యక్షుడు జగదానంద్ సింగ్‌కు వ్యతిరేకంగా మాట్లాడారు. జగన్నాథ్ సింగ్ కు వ్యతిరేకంగా ఆయన బహిరంగంగా తన స్వరాన్ని పెంచడమే కాకుండా, జగదానంద్ సింగ్ తో ఆయనకున్న శత్రుత్వం ఆర్జేడీ అగ్ర నాయకత్వాన్ని కూడా చేరేంతగా పెరిగింది. తేజ్ ప్రతాప్ యాదవ్ మద్దతుదారుడు ఆకాశ్ యాదవ్‌ను జగదానంద్ సింగ్ విద్యార్థి ఆర్జేడీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి తొలగించి, గగన్ యాదవ్‌ను విద్యార్థి ఆర్జేడీ రాష్ట్ర అధ్యక్షుడిగా చేసినప్పుడు వాస్తవానికి ఈ మొత్తం విషయం వెలుగులోకి వచ్చింది. గగన్ యాదవ్‌ను తేజస్వి యాదవ్ మద్దతుదారుగా పరిగణించేవారు.రెండేళ్ల క్రితం బీహార్‌లో మహా కూటమి ప్రభుత్వం ఉన్నప్పుడు, తేజ్ ప్రతాప్ యాదవ్ పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రిగా ఉన్నారు. అప్పుడు అతను నరేంద్ర మోదీని దేశద్రోహి అని విమర్శించారు. ప్రతిపక్ష ఇండియా అలయన్స్ నాయకులను ప్రధాని మోదీ అహంకారి అని విమర్శించినప్పుడు ఆయన కౌంటర్‌గా ఆ వ్యాఖ్య చేశాడు. ఈ విషయంపై తేజ్ ప్రతాప్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ.. ఆయన ఒక దేశద్రోహి అని అన్నారు. అప్పుడు బిజెపి తేజ్ ప్రతాప్ యాదవ్‌కు వ్యతిరేకంగా గట్టి నిరసనలు తెలిపింది.2017లో తేజ్ ప్రతాప్ యాదవ్ ప్రధాని మోదీ గురించి అలాంటి ప్రకటన చేయడంపై సర్వత్రా చర్చ జరిగింది. వాస్తవానికి, 2017లో కేంద్ర ప్రభుత్వం ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌కు ఉన్న జి ప్లస్ భద్రతను తొలగించింది. దీని కారణంగా మొత్తం రాష్ట్రంలో రాజకీయ వివాదం తలెత్తింది. ఈ నిర్ణయంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూనే తేజ్ ప్రతాప్ యాదవ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. లాలూ జీ హత్యకు కుట్ర పన్నడంలో భాగంగానే ఆయనకు భద్రత తొలగించారంటూ తేజ్ ప్రతాప్ ఆరోపించారు.గత సంవత్సరం తేజ్ ప్రతాప్ యాదవ్ తన సొంత పార్టీ ఎమ్మెల్యే ముఖేష్ రోషన్‌కు షాకిచ్చారు. నిజానికి గత ఏడాది డిసెంబర్ నెలలో తేజ్ ప్రతాప్ యాదవ్, ముఖేష్ రోషన్ ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న అసెంబ్లీ స్థానం నుండి ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. ఆయన ప్రకటనతో ముఖేష్ రోషన్ ఏకంగా మీడియా ముందు కన్నీళ్లు పెట్టుకున్నారు. పార్టీ మనల్ని పొలాలు దున్నమని చెబితే, మనం వెళ్లి పొలాలు దున్నుతామని కూడా ఆయన అన్నారు. తేజ్ ప్రతాప్ యాదవ్ డిసెంబర్‌లో మహువా అసెంబ్లీ నియోజకవర్గ పర్యటనకు వెళ్లారు. అక్కడ మీడియా తేజ్ ప్రతాప్ యాదవ్‌ను మహువా నుంచి మళ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తారా అని అడిగారు. దీని తర్వాత, తేజ్ ప్రతాప్ యాదవ్ తాను గతంలో మహువా నుండి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు, కొంత పని చేశానని చెప్పాడు. ఇక్కడి ప్రజలు కోరుకుంటే, నేను కచ్చితంగా ఎన్నికల్లో పోటీ చేసి మళ్ళీ మహువాలో పని చేస్తాను అని ప్రకటించారు. ఈ ప్రకటన తర్వాత ముఖేష్ రోషన్ ఏడుస్తున్న వీడియో వైరల్ అయింది.వివాహమైన కొన్ని నెలలకే తన భార్య ఐశ్వర్య రాయ్ పై విడాకుల పిటిషన్ దాఖలు చేయడం ద్వారా తేజ్ ప్రతాప్ యాదవ్ లాలూ కుటుంబానికి చాలా అసౌకర్య పరిస్థితిని సృష్టించారు. తేజ్ ప్రతాప్ యాదవ్ 2018 మేలో ఐశ్వర్య రాయ్‌ను వివాహం చేసుకున్నారు. వివాహం జరిగిన కొన్ని నెలల తర్వాత అంటే నవంబర్ 2018లో తేజ్ ప్రతాప్ తన భార్య నుండి విడాకులకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ విషయం లాలూ కుటుంబానికి సంబంధించినది కాబట్టి దీనిని మీడియాలో రచ్చ రచ్చ అయింది. ఇలా మొత్తంగా పార్టీతో పాటు కుటుంబానికి కూడా పెద్ద తలనొప్పిగా మారిన తేజ్ ప్రతాప్ యాదవ్‌ను లాలూ ప్రసాద్ యాదవ్ పార్టీ నుంచి బహిష్కరించినట్లు సమాచారం.

## సిందూర రేఖ ఎంత ముఖ్యమో ప్రపంచానికి చాటాం

**ముంబై:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో 'సిందూర రేఖ' ప్రాధాన్యతను ప్రపంచానికి చాటిచెప్పామని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. పహల్గాంలో 26 మంది టూరిస్టులను ఉగ్రవాదులు ఊచకోత కోసిన అనంతరం ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత బలగాలు పాకిస్థాన్ ఉగ్రస్థావరాలపై మెరుపుదాడులు చేసి 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టడాన్ని ముంబైలో జరిగిన ఒక కార్యక్రమంలో అమిత్‌షా ప్రస్తావించారు. మోదీ నాయకత్వంలో ఆపరేషన్ సిందూర్ చేపట్టామని, మన తల్లులు, కుమార్తెలు, సోదరీమణుల నుదుటిపై సిందూరం ఎంత ముఖ్యమో ప్రపంచానికి చాటి చెప్పామని అన్నారు. ఉగ్రవాద నిర్మూలనకు ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని, పహల్గాం ఉగ్రదాడి వెనుక ఎవరున్నా వారిని అంతమొందిస్తామని చెప్పారు. ముష్కరులు ఎక్కడ దాక్కున్నా విడిచిపెట్టే ప్రసక్తి లేదని ప్రధానమంత్రి చాలా స్పష్టంగా చెప్పడాన్ని గుర్తుచేశారు. పహల్గాంలో ఉగ్రవాదాలు అమాయక ప్రజలను వారి కుటుంబ సభ్యుల కళ్లముందే మతం అడిగి మరీ కాల్చిచంపారని, ఇందుకు వారు మూల్యం చెల్లించక తప్పదని, ప్రతి ఒక్కరిని ఏరిపారేస్తామని చెప్పారు. దేశ సాయుధ బలగాలు, పౌరులు, సరిహద్దుల విషయంలో తాము ఎలాంటి రాజీ పడమని అమిత్‌షా తెలిపారు. మౌనంగా ఉండే శకం ముగిసింది. ప్రధాని నాయకత్వంలో భారతదేశం చాలా స్పష్టతతో, పూర్తి సామర్థ్యంతో ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొంటుందని చెప్పారు. పౌరులు, సరిహద్దులు, బలగాలను ఎవరు సవాలు చేసినా ప్రతిఘటన చాలా తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. బుల్లెట్‌కు బాంబుతోటే సమాధానమిస్తామని ప్రధానమంత్రి సైతం చాలా స్పష్టంగా హెచ్చరికలు చేసినట్టు తెలిపారు.మూడు రోజుల మహారాష్ట్ర పర్యటనకు ముగింపుగా ముంబైలోని మాధవ్‌బాగ్‌లో ఉన్న శ్రీ లక్ష్మీ నారాయణ ఆలయం 150వ వార్షికోత్సవాల్లో అమిత్‌షా పాల్గొన్నారు.

## జైల్లో ఖైదీలు... భార్యలతో పిక్నిక్...

**జైపూర :** రాజస్థాన్‌లోని జైపూర్ సెంట్రల్ జైలులోని రఫిక్ బక్రి, భన్వర్ లాల్, అంకిత్ బన్సాల్, కరణ్ గుప్తా అనే ఐదుగురు ఖైదీలు రెగ్యులర్‌గా జరిగే హాస్పిటల్ విజిట్ పేరుతో పిక్నిక్ వెళ్లారు. బ్రేక్ టైంలో వాళ్లు హోటళ్లకు సైతం వెళ్లారు. భార్యలు, గర్ల్‌ఫ్రెండ్స్‌తో చెట్టాపట్టాల్ వేసుకుని పోహా బ్రేక్ ఫాస్ట్ కూడా చేశారు. ఎస్ఎంఎస్ ఆస్పత్రికి వెళ్లేందుకు మెడికల్ చెకప్ అప్రూవల్ తీసుకున్న ఆ నలుగురు ఆ తర్వాత జైలు అధికారులతో కుమ్మక్కై సిటీ అంతా చక్కర్లు కొట్టారు. సాయంత్రం 5.30 నిమిషాల వరకు ఖైదీల్లో ఒక్కరు కూడా జైలుకు తిరిగి రాలేదు. కేవలం ఒకే ఒక్క ఖైదీ మాత్రమే చెప్పినట్లు జైలుకు వచ్చాడు. ఇలా కొన్ని గంటలు బయట స్వేచ్ఛగా తిరిగేందుకు సదరు ఖైదీలు కానిస్టేబుళ్లకు ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున లంచం కూడా ఇచ్చినట్లు వెలుగులోకి వచ్చింది.దీంతో రంగంలోకి దిగిన అధికారులు ఐదుగురు కానిస్టేబుళ్లు, నలుగురు ఖైదీలు, నలుగురు బంధువులు సహా మొత్తం 13 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరిలో రఫిక్ భార్య నార్కోటిక్స్ మత్తు పదార్థాలతో పోలీసులకు అడ్డంగా దొరికింది. ఎన్డీపీఎస్ చట్టం కింద ఆమెపై కేసు బుక్ చేశారు. అంకిత్, కరణ్ ఎయిర్‌పోర్టు వద్ద ఉన్న ఓ హోటల్‌లో దొరికారు. వాళ్లు బ్రేక్‌ఫాస్ట్‌గా పోహా తీసుకున్నారు. అంకిత్ గర్ల్‌ఫ్రెండ్ హోటల్‌లో రూమ్ బుక్ చేసినట్లు సమాచారం. హోటల్ వద్ద కరణ్ బంధువు మరొకరు 45 వేల నగదుతో దొరికాడు. అనేక మంది ఖైదీల ఐడీ కార్డులు అతడి వద్ద గుర్తించారు.ఖైదీల పిక్‌నిక్‌కు రూ.25 వేలు ఖర్చయ్యాయని, ఓ మధ్యవర్తి వారికి కావల్సిన అన్ని ఏర్పాట్లు చేసినట్లు సీనియర్ అధికారి తెలిపారు. జైలు లోపల నుండే ఓ దోపిడీ దొంగ ఈ వ్యవహారానికి పథకం పన్నినట్లు జైలు వర్గాలు తెలిపాయి. జైపూర్ సెంట్రల్ జైలులో ఖైదీలు దొంగచాటుగా ఫోన్లు వాడుతున్నారని, ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ సహా పలువురు వీఐపీలకు జైల నుంచి 200కిపైగా ఫోన్ కాల్స్ చేసి, బెదిరింపులకు పాల్పడుతున్నట్లు గుర్తించామన్నారు. సవాయి మాన్ సింగ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశామని, జైపూర్ సెంట్రల్ జైలులో అవకతవకపై దర్యాప్తు, సోదాలు ప్రారంభించామని పోలీసులు తెలిపారు.

## ఇద్దరు బీజేపీ ఎమ్మెల్యేలపై బహిష్కరణ వేటు..!

ఇద్దరు బీజేపీ ఎమ్మెల్యేలపై బహిష్కరణ వేటు పడింది. పార్టీ నియమాలను ఉల్లంఘించారనే కారణంతో బీజేపీ వారిపై వేటు వేసింది. కర్ణాటకకు చెందిన ఇద్దరు బీజేపీ ఎమ్మెల్యేలు ఎస్టీ సోమశేఖర్ ఎ శివరామ్ హెబ్బర్ ఆరేసి ఏళ్లపాటు పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు ఆ పార్టీకి చెందిన కేంద్ర క్రమశిక్షణ కమిటీ తెలిపింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. ఇవాళ్టి వరకు వాళ్లు పార్టీకి సంబంధించిన ఏ పదవిలో ఉన్నా ఆ పదవులన్నింటి నుంచి తొలగిస్తున్నట్లు పేర్కొంది. ఈ ఏడాది మార్చి 25న ఆ ఇద్దరు ఎమ్మెల్యేలకు పార్టీ షాకాజ్ నోటీసులు ఇచ్చిందని, ఆ నోటీసులకు వారు సమాధానాలు ఇచ్చారని, వారిచ్చిన సమాధానాలను పరిగణలోకి తీసుకునే ఇప్పుడు వారిపై బహిష్కరణ వేటు వేశామని బీజేపీ కేంద్ర క్రమశిక్షణ కమిటీ తెలిపింది. ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల సందర్భంగా వారు పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా ఓటు వేశారని, దానిపై షాకాజ్ నోటీసు ఇచ్చినా వారి నుంచి సరైన సమాధానం రాలేదని, అందుకే ఆ ఇద్దరిపై బహిష్కరణ వేటు వేశామని పేర్కొంది.

# వహ్ సీఎం సాబ్'.. పహల్గాంలో కేబినెట్ భేటీ



**శ్రీనగర్:** జమ్ము కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా అరుదైన పని చేశారు. ఉగ్రవాదంతో దెబ్బ తిన్న పహల్గాం పట్టణ పర్యాటకాన్ని పునరుద్ధరించే చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో.. ఏకంగా పహల్గాంలోనే మంగళవారం ప్రత్యేక కేబినెట్ భేటీ నిర్వహించి దేశానికి బలమైన సందేశం పంపించారు. అనంత్‌నాగ్ జిల్లా పహల్గాం పట్టణంలోని బైసరన్ లోయలో ఏప్రిల్ 22వ తేదీ మధ్యాహ్న సమయంలో సైనిక దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు చెలరేగిపోయారు. ఈ ఘటనలో 26 మంది టూరిస్టులు దుర్మరణం పాలయ్యారు. అయితే.. ఈ దాడి ప్రభావం జమ్ము కశ్మీర్ పర్యాటకంపై తీవ్రంగా పడింది. ఘటన జరిగిన సాయంత్రం నుంచే పర్యాటకులు తిరుగు ముఖం పట్టడం ప్రముఖంగా చర్చనీయాంశమైంది. ఆ సమయంలో సీఎం ఒమర్ అబ్దుల్లా సోషల్ మీడియా వేదికగా తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అయితే పర్యాటకుల భద్రతకు అక్కడి ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ.. తాకిడి మాత్రం పెద్దగా ఉండడం లేదు. దీంతో పర్యాటకాన్నే నమ్ముకున్న వేల కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయి. ఈ నేపథ్యంలో.. పర్యాటకులను ఆహ్వానిస్తూ ఇవాళ ఆయన పహల్గాంలోనే కేబినెట్ భేటీ నిర్వహించారు. "ఉగ్రదాడి తర్వాత పహల్గాం ప్రజలు ధైర్యంగా ఉన్నారు. వాళ్లను అభినందించడానికే ఈ సమావేశం. ప్రభుత్వంలో ఉన్నామని ఏదో మొక్కుబడిగా ఇక్కడికి మేం రాలేదు. ఉగ్రవాదుల పిరికి పంద చర్యలకు.. కశ్మీర్ పర్యాటకం, అభివృద్ధి రెండూ ఆగిపోవని చెప్పడానికే వచ్చాం" అని అన్నారాయన. అంతకు ముందు.. పహల్గాంలోని టూరిస్టు ప్రాంతాల్లో ఆయన తిరిగారు. ఆ ఫొటోలు వైరల్‌కాగా.. వహ్ సీఎం సాబ్ అంటూ పలువురు కామెంట్లు చేస్తున్నారు.

# పాలమూరు- రంగారెడ్డిని త్వరితగతిన పూర్తి చేస్తాం

**రంగారెడ్డి జిల్లా 27మే తెలంగాణ గీతం :** పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిన పూర్తి చేసి నీళ్లు ఇవ్వాలనేది ప్రజా ప్రభుత్వం ఆలోచన అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకోనపల్లి మండలం ఖానాపురం గ్రామంలో పలు విద్యుత్తు సబ్ స్టేషన్ లకు శంకుస్థాపన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కింద పెండింగ్లో ఉన్న రిజర్వాయర్ల కు భూ సేకరణకు సంబంధించిన నిధులను వెంటనే విడుదల చేస్తామని తెలిపారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు ఏనాడైనా నీళ్లు తీసుకువచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వాలే అని గుర్తు చేశారు. జూరాల, కోయిల్ సాగర్, నెట్టెంపాడు, శ్రీశైలం ఎత్తిపోతల నేడు పాలమూరు రంగారెడ్డి అన్ని కాంగ్రెస్ హయాంలో ప్రారంభించి పూర్తి చేసినవే అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలకు 70 వేల కోట్లు ఖర్చు చేస్తుంది, కేవలం రైతుల సంక్షేమం కోసం 45 వేల కోట్లు వెచ్చిస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. కెసిఆర్ హయాంలో ఇల్లు లేక, కరెంటు, సబ్ స్టేషన్లు , తిండి లేక పేద, మధ్యతరగతి వర్గాలు ఇబ్బందులను ఎదుర్కొన్నాయని వివరించారు. పరాడు కేసీఆర్ హయాంలో మాట్లాడే హక్కు కూడా లేదు, ఇబ్బందులను స్వేచ్ఛగా ఒకరికి చెప్పుకునే పరిస్థితి లేదు అడిగిన మాట్లాడిన అరెస్టులు, సభ పెట్టి చెబుదామంటే హౌస్ అరెస్టులు చేశారని ఆనాటి సంఘటనలను డిప్యూటీ సీఎం వివరించారు. ఆ దయ్యాలన్నిటిని వదిలించుకొని ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని గత ప్రభుత్వం లక్షల కోట్లు అప్పు చేసిన మేం ప్రణాళిక బద్ధంగా ముందుకు పోతున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. మాది పాలకుల కోసం దోపిడీ చేసే ప్రభుత్వం కాదని రూపాయి రూపాయి కూడా పెట్టి సంపద సృష్టిస్తాం ప్రజలకు పంచుతాం అన్నారు. కెసిఆర్ ఇక మీ ఆటలు సాగవు రాష్ట్ర ప్రజలకు అంత అర్థమయింది ధనిక రాష్ట్రాన్ని చేతిలో పెడితే అప్పుల పాలు చేసి నేడు ప్రతినెల మీరు చేసిన అప్పులకు 6500 కోట్లు చెల్లించాల్సిన దుస్థితి నెలకొందని డిప్యూటీ సీఎం తెలిపారు. అప్పుల భారం లేకపోతే ప్రజా ప్రభుత్వం మరెన్నో బ్రహ్మాండాలు చేసేది అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఏమాత్రం తగ్గనివ్వం, దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అద్భుత రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం అని డిప్యూటీ సీఎం ధీమా వ్యక్తం చేశారు. కాళ్లల్లో కట్టెలు పెడితే ఆగిపోయే ప్రభుత్వం మాది కాదు అన్నారు. కెసిఆర్ ఆయన కుటుంబం అదిరింపులు బెదిరింపులకు ఎవరు భయపడరని తెలిపారు. లక్ష కోట్లు ఖర్చుపెట్టి కాలేశ్వరం నుంచి, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల నుంచి పది సంవత్సరాల్లో ఒక్క నది నుంచి చుక్కనీరు రైతుల పొలాలకు తీసుకురాలేదని అన్నారు. రాష్ట్ర రైతాంగం పై కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ప్రేమ ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను కొనసాగిస్తూనే కొత్తగా సన్నధాన్యానికి క్వింటాకు మద్దతు ధర 500 చొప్పున చెల్లిస్తున్నాం పది సంవత్సరాల్లో కెసిఆర్ ప్రభుత్వం రైతులకు బోనస్ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. సన్నధాన్యం బోనస్ కింద రాష్ట్ర ప్రభుత్వం 1800 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. రైతుల ఇన్సూరెన్స్ కోసం 1,589 కోట్లు ఖర్చు చేస్తున్నాం 10 సంవత్సరాల్లో కెసిఆర్ ఈ పని ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు 24 గంటల పాటు ఉచితంగా కరెంటు సరఫరా చేస్తున్నాం ఇందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షాన ప్రతి సంవత్సరం 11,496 కోట్లు విద్యుత్ సంస్థలకు చెల్లిస్తుందని వివరించారు . భూమిలేని నిరుపేదల కోసం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరిట ప్రతి సంవత్సరం 12,000 వారి ఖాతాలో జమ చేస్తున్నాం ఇందుకు గాను ప్రభుత్వం 600 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. రైతు భరోసా కింద 2000 అదనంగా పెంచి ప్రతి సంవత్సరం 17,530 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ఖర్చు చేస్తుందని తెలిపారు. గత పాలకులు 10 సంవత్సరాల్లో లక్ష రూపాయల రుణమాఫీని ఒకేసారి చేయలేక 25 వేలు నాలుగు దఫాలుగా చెల్లిస్తే అది వడ్డీలకే సరిపోయిందని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల కాలంలోనే 22 వేల కోట్లు రైతు రుణమాఫీ కింద రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిందని వివరించారు. మరి పది సంవత్సరాల్లో కెసిఆర్ ఎందుకు రైతులకు ఒకేసారి రుణమాఫీ చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తుందో లబ్ధిదారులందరికీ తెలుసునని డిప్యూటీ సీఎం అన్నారు. ఫామ్ హౌస్ లో పడుకొని నష్టం జరిగిందని అంటున్నారు నష్టం నీకు జరిగింది కేసీఆర్, కవిత చెప్పిన దెయ్యాలకు జరిగిందని డిప్యూటీ సీఎం అన్నారు. 11,496 కోట్లు చేయిత పథకం కింద ప్రతినెల పెన్షన్ల కోసం ఖర్చు చేస్తున్నాం, ఆర్టీసీ బస్సులో మహిళలు ఉచిత ప్రయాణం కోసం మహాలక్ష్మి పథకం కింద 3600 కోట్లు ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని తెలిపారు. మూసేస్తారు అనుకున్న ఆర్టీసీ ఈ పథకం మూలంగా లాభం లోకి వచ్చి అత్యంత ఆరోగ్యంగా ముందుకు వెళుతుందని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు పథకం మూలంగా ప్రస్తుతం గ్రామాల్లో 85 నుంచి 90 శాతం మంది కరెంటు బిల్లు చెల్లించే అవసరం లేకుండా పోయిందన్నారు వారి పక్షాన ప్రభుత్వమే 2,400 కోట్లు విద్యుత్ సంస్థలకు చెల్లిస్తుందని వివరించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుంచి 10 లక్షల పెంచాం ఫలితంగా 90 లక్షల కుటుంబాలకు రద్దు చేకూరింది ఈ పథకానికి 1000 కోట్లు ఖర్చు పెడుతున్నామని డిప్యూటీ సీఎం వివరించారు. ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ఇల్లు నిర్మించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. ప్రతి సంవత్సరం ఐదు లక్షల ఇళ్ల నిర్మాణానికి ఒక్కో సంవత్సరం 22,500 కోట్లు ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఖర్చు చేస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రంలో 90 లక్షల కుటుంబాలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాము, దేశంలో ఒకే ఒక రాష్ట్రం అది తెలంగాణ ఈ పథకాన్ని అమలు చేస్తుందని అన్నారు. 500లకే గ్యాస్ సిలిండర్ పథకానికి 720 కోట్లు వెచ్చిస్తున్నామని వివరించారు. మరో 44 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలకు త్వరలో జీవో జారీ చేస్తున్నామని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ను 25 ఎకరాల్లో 200 కోట్ల ఖర్చుతో నిర్మిస్తున్నట్టు డిప్యూటీ సీఎం వివరించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మన పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని 40 శాతం డైట్ చార్జీలు 25% కాస్మోటిక్ చార్జీలు పెంచాం అన్నారు.ooo

# జేబులు ఖాళీ చేస్తారు!

**సినిమా రేటింగ్స్ పేరిట యువతకు వల**
**సోషల్ మీడియాలో కేటుగాళ్ల ప్రచారం.**
**వ్యక్తిగత వివరాలతో**
**నిండా ముంచేస్తున్న నేరస్తులు.**
**గుర్తుతెలియని సామాజిక మాధ్యమాల్లో చేరొద్దని పోలీసుల సూచన**

**తెలంగాణ గీతం, సిటీబ్యూరో:** పెద్ది, సినిమాకు రేటింగ్ ఇవ్వండి. రోజుకు రూ.500 సంపాదించుకోండి' అంటూ నగేష్ అనే వ్యక్తికి సామాజిక మాధ్యమాల్లో ఓ పోస్టు కనిపించింది.. దీంతో ఆశపడిన నగేష్ అందులోని నంబర్కు ఫోన్ చేశాడు. అటువైపు కేటుగాళ్లు రేటింగ్ సొమ్మును జమ చేసేందుకు బ్యాంక్ ఖాతా నంబరు, సీవీవీ ఇతరత్రా వ్యక్తిగత వివరాలు అడిగే సరికి ఇచ్చేశాడు. అంతే చూస్తుండగానే క్షణాల్లోనే నగేష్ ఖాతాలో నుంచి నగదు గల్లంతైంది. ఇలా సినిమా రేటింగ్స్ పేరుతో సైబర్ నేరస్తులు యువతీ.

**ముందు నమ్మించి..**

ముందుగా కొన్ని సినిమాల పేర్లు పంపించి వాటికి దిష్యూ ఇవ్వగానే ప్రత్యేక వ్యాలెట్లో కొంత డబ్బు జమ చేస్తారు. కాలత నమ్మకం కుదిరేవరకూ మనం డబ్బు డ్రా చేసే అవకాశం ఇస్తారు. ఆ తర్వాత ఎక్కువ సినిమాలకు రేటింగ్ ఇవ్వాలంటే కొంత డబ్బు చెల్లించాలని సొమ్ము వసూలు చేస్తారు. ఇంట్లో ఉంటూనే సంపాదన అంటూ సామాజిక మాధ్యమాల్లో క్రెడిట్, డెబిట్ కార్డు ఓటీపీ పేరుతో వచ్చే అప్రమత్తంగా ఉం డాలి. మన ప్రమేయం లేకుండా ఏవైనా టెలి గ్రామ్ గ్రూపుల్లో చేరిస్తే వైదొలగాలి.

**సోషల్ గ్రూప్లో చేరొద్దు..**

సైబర్ నేరస్తులు సూచించిన సినిమాలకు రేటింగ్ ఇవ్వాలంటూ వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్, ఫేస్ బుక్ వంటి సామాజిక మాధ్యమాలలో సందేశాలు పంపిస్తారు. ఆయా మెసేజ్లో రేటింగు బట్టి కమీషన్, ఎన్ని రోజుల్లో ఎంత సంపాదన వస్తుందో వివరంగా ఉంటుంది. ఈ లింకును క్లిక్ చేయగానే ఆటోమేటిక్గా సైబర్ నేరగాళ్లు ఏర్పాటు చేసిన గ్రూపులో చేదుతారు. యువకులకు వల వేస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే సందేశాలకు స్పందిస్తే నిండా మునిగినట్టే అంటు న్నారు పోలీసులు. సినిమా రేటింగ్ ఇస్తూ ఇంట్లోనే ఉం టూ డబ్బు సంపాదించవచ్చంటూ నమ్మిస్తారు. ఆపై మీ బ్యాంకు ఖాతా వివరాలతో మిమ్మల్ని నిండా ముంచేస్తా రసని సైబర్ క్రైమ్ పోలీసులు హెచ్చరిస్తున్నారు..

## మోదీ ఎదుగుదలను జీర్ణించుకోలేక పోతున్నారు..

మల్లికార్జున ఖర్గే 11 ఏళ్ల మోదీ పాలనను పీడకలగా చెప్పడం సరికాదని బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. ఎమర్జెన్సీని తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అది ఓ పీడకల అని విమర్శించారు. ఓబీసీ రిజర్వేషన్ను అడుగు అడుగునా అడ్డుకుంది ప్రతిపక్షనేత రాహుల్ గాంధీనే అని లక్ష్మణ్ విమర్శించారు. హైదరాబాద్: మోదీ పాలనలో న్యాయవ్యవస్థ బలోపేతం అయిందని బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ ఉద్ఘాటించారు. కాంగ్రెస్ హయాంలో దేశం ఎకానమీలో పదోస్థానంలో ఉండేదని.. మోదీ పాలనలో 4వ అతిపెద్ద ఎకానమీ దేశంగా ఎదిగిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ మూడుసార్లు ఎన్నికల్లో ఓడిపోయిందని.. అయినా ప్రధానిగా మోదీ ఎదుగుదలను జీర్ణించుకోలేక పోతున్నారని మండిపడ్డారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి ఏఐసీసీ అగ్రనేత రాహుల్గాంధీ అపాయింట్మెంట్ ఇవ్వకపోవడమనేది తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానంగా చూడాలని తెలిపారు లక్ష్మణ్. గతంలో అంజయ్యకు అవమానం జరిగిందని.. ఇప్పుడు రేవంత్రెడ్డికి జరుగుతుందని లక్ష్మణ్ గుర్తుచేశారు. మంగళవారం హైదరాబాద్లోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. మావోయిస్టులు ఆయుధాలు వదిలి జనజీవన స్రవంతిలో కలిస్తే చర్చలు ఉంటాయని స్పష్టం చేశారు. కొంతమంది ఆపరేషన్ సిందూర్ను, ఆర్మీని అవమానించడాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కుటుంబ కలహాలు, ఆర్థిక సమస్యల నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత లేఖ రాసిందని తెలుస్తోందని అన్నారు లక్ష్మణ్. గత కేసీఆర్ ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా ఈటల రాజేందర్ నోటీసులకు సమాధానం ఇస్తారని లక్ష్మణ్ చెప్పుకొచ్చారు. మల్లికార్జున ఖర్గే 11 ఏళ్ల మోదీ పాలనను పీడకలగా చెప్పడం సరికాదని అన్నారు. ఎమర్జెన్సీని తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అది ఓ పీడకల అని విమర్శించారు. ఓబీసీ రిజర్వేషన్ను అడుగు అడుగునా అడ్డుకుంది ప్రతిపక్షనేత రాహుల్ గాంధీనే అని విమర్శించారు. కాంగ్రెస్ 50 ఏళ్ల పాలనలో చేయలేనిది మోదీ 11 ఏళ్లలో చేశారని అన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించడంలో దేశం అగ్రస్థానంలో ఉందని లక్ష్మణ్ చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ రూ. 50లక్షల కోట్లలో.. కేవలం ఇన్ఫ్రాస్ట్రక్చర్కు రూ. 11లక్షల కోట్లను మోదీ కేటాయించారని లక్ష్మణ్ స్పష్టం చేశారు. మోదీ హయాంలో దేశం వందశాతం అభివృద్ధి చెందితే కాంగ్రెస్ హయాంలో 50శాతం కూడా అభివృద్ధి చెందలేదని విమర్శించారు. మోదీ హయాంలో 7.4శాతం జీడీపీ వృద్ధి చెందిందని గుర్తుచేశారు. అతి త్వరలోనే మూడో ఆర్థిక దేశంగా భారతదేశం అవతరించపోతుందని ఉద్ఘాటించారు. ఇప్పటికైనా మల్లికార్జునఖర్గే ఆలోచించి మాట్లాడాలని లక్ష్మణ్ హితవు పలికారు.

## జూన్ 2న కవిత కొత్త పార్టీ ప్రకటిస్తారు

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్కు ఆయన కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాసిన లేఖ తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. ఈ లేఖపై ఇప్పటికే కాంగ్రెస్, బీజేపీ నేతలు విమర్శలు గుప్పిస్తుండగా, తాజాగా మెదక్ ఎంపీ, బీజేపీ నేత రఘునందన్ రావు మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. జూన్ 2వ తేదీన ఎమ్మెల్సీ కవిత కొత్త పార్టీని ప్రకటించబోతున్నారని రఘునందన్ రావు జోస్యం చెప్పారు. ఆ తర్వాత ఆమె తెలంగాణ వ్యాప్తంగా వైఎస్ షర్మిల మాదిరి పాదయాత్ర కూడా చేపడతారని ఆయన వ్యాఖ్యానించారు. “కవిత గెలిచినప్పుడు కేసీఆర్ దేవుడయ్యారు. మరి ఇప్పుడు ఆయనే దెయ్యం ఎలా అయ్యారు?” అంటూ రఘునందన్ రావు సందేహం వ్యక్తం చేశారు. “అలాంటి దెయ్యాల మధ్య పదేళ్ల పాటు

## జీహెచ్ఎంసీ ప్రజావాణి లో చిన్నారుల ఫిర్యాదు



**హైదరాబాద్ 27మే (తెలంగాణ గీతం )** తమ ఏరియాలో ఉన్న పార్కును డెవలప్ చేయాలని అధికారులకు విన్నపం.. ఇన్నిరోజులపాటు కబ్జాలో ఉన్న పార్కు స్థలాన్ని పోలీసులు, అధికారులు కాపాడారన్న చిన్నారులు. చిన్నారుల విన్నపం.. మూసాపేట మొత్తంలో పిల్లలు ఆడుకోవడానికి ఒక్క పార్కు కూడా లేదు..ఆంజనేయ నగర్ లో ఉన్న పార్కు స్థలాన్ని కొందరు కబ్జా చేశారు.. అధికారులు, పోలీసులు కలిపి పార్కు స్థలాన్ని కాపాడారు.. ఆ స్థలంలో పార్కు డెవలప్ చేసేందుకు గతంలో 50 లక్షలు శాంక్షన్ చేశారు.. డబ్బులు రిలీజ్ చేయకపోవడంతో పనులు ఆగిపోయాయి.. అధికారులు డబ్బులిస్తే పార్కు నిర్మాణం అవుతుంది.. మేమంతా ఫ్రెండ్స్ తో కలిసి పార్కులో ఆడుకోవచ్చు..

## పెండింగ్ బిల్లులు అడిగితే.. అక్రమ అరెస్టులా

**రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు గంగిరెడ్డి బల్వంత్ రెడ్డి**

**ఇబ్రహీంపట్నం 27మే (తెలంగాణ గీతం)** తెలంగాణ వ్యాప్తంగా గ్రామపంచాయతీలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి అప్పుల పాలైన మాజీ సర్పంచుల బాధలు వర్ణనాతీతమని సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎక్స్ సర్పంచ్ రాయపోల్ గంగిరెడ్డి బల్వంత్ రెడ్డి.. ఎక్స్ సర్పంచ్ తులే కలాన్ సర్పంచ్ చిలకల యాదగిరి అన్నారు. గ్రామాలలో అనేక అభివృద్ధి పనులు చేసి దేశంలోనే ఆదర్శవంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దిన సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే, అక్రమ అరెస్టులు, గృహనిర్బంధాలు చేయడం హేయమైన చర్య అని అన్నారు.పెండింగ్ బిల్లులు ఇవ్వాలని ఏడాదిన్నర కాలంగా అడిగినా ఇవ్వకపోవడం సిగ్గుచేటు అని రాష్ట్రవ్యాప్తంగా ఆయాగ్రామలలో సర్పంచులు చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన 1200 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సర్పంచుల కుంటుంబాలు రోడ్డున పడే దాకా ప్రభుత్వం స్పందించదా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు ఇబ్రహీంపట్నం పోలీసు స్టేషన్ కు తరలించడం దారుణమని అన్నారు.వందల కోట్ల రూపాయల బకాయిలు ఉంటే 153 కోట్లు విడుదల చేసి చేతులు దులుపుకోవడం ఏమిటని ప్రశ్నించారు.సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసి ఆ తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, పెండింగ్ బిల్లులు విడుదల చేసేంతవరకు సర్పంచుల పోరాటం ఆగదని ఆయన తెలిపారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన జెర్కోని రాజు

**ఇబ్రహీంపట్నం,27 మే (తెలంగాణ గీతం )** స్నేహితుడి ఆకాల మరణం పొందటంతో వారి కుంటుంబానికి ధైర్యన్ని నింపి అర్థిక సహాయని అందజేసిన జెర్కొని రాజు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకి చెందిన మంకాల నటరాజు ఇటీవల అనారోగ్యంతో మరణించాడు.తన స్నేహితుల ద్వారా విషయం తెలుసుకన్నా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బిఆర్ఎస్ యువజన విభాగ యువ నాయకులు జెర్కోని రాజు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ,మంచాలరోడ్డులో నివసిస్తున్న మృతుడి కుంటుంబ సభ్యులను కలిసి పరామర్శించాడు.పిల్లల పై చదువలకోసం జెర్కోని రాజు 50వేల రూపాయల ఆర్థిక సహాయన్ని అందజేసి మానవత్వాన్ని చాటారు. భవిష్యత్తులో పిల్లల చదువు కొరకు నావంతు ఏలాంటి సహాయ సహకారలైనా ఉంటాయని కుంటుంబ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూకల అశోక్, కుమార్, గణేష్, ప్రవీణ్, శ్రీకాంత్, బాను, జెలెందర్, సాయి, కిశోర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**హైదరాబాద్ :** జూన్ 2వ తేదీన తెలంగాణ భవన్లో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను నిర్వహిస్తున్నట్టు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. అన్ని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయాలతో పాటు నియోజకవర్గాలు, మున్సిపాలిటీలు, పట్టణాలు, మండలాల్లో జాతీయ జెండాను, పార్టీ పతాకాన్ని ఎగురవేసి, పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించాలి అని పిలుపునిచ్చారు. పార్టీ సీనియర్ నాయకులు, శ్రేణులంతా పాల్గొనాలని, ప్రజలతో కలిసి అవతరణ వేడుకలు ఘనంగా జరపాలని సూచించారు. 14 ఏళ్ల అలుపెరగని పోరాటంతో, ఉద్యమ రథసారథి కేసీఆర్ సారథ్యంలో సాధించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. హైదరాబాద్లోని తెలంగాణ భవన్లో జూన్ 2వ తేదీన పార్టీ వ్యవస్థాపక సభ్యులు, శాసనమండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనా చారి పాల్గొని జాతీయ జెండాను, పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తారని, ఈ వేడుకల్లో పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. అలాగే తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లా పార్టీ కార్యాలయాల్లో పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో జాతీయ జెండాతో పాటు పార్టీ జెండాలను ఎగరేసి సంబరాలు జరపాలని కోరారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని నియోజకవర్గాలు, మున్సిపాలిటీలు, పట్టణాలు, మండలాలలో జాతీయ పతాకంతో పాటు గులాబీ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అవతరణ సంబరాలను ప్రజలతో కలిసి జరుపుకోవాలని అన్నారు. అమరుల త్యాగాలు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థుల పోరాటాలు, సబ్బండ వర్గాల సమిష్టి కృషితోనే ఆరు దశాబ్దాల కల సాకారం అయిందని గుర్తు చేశారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ తొలి పదేళ్ల ప్రస్థానం యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ప్రతి ఆలోచన అనేక రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర సర్కార్ కు కూడా దిక్సూచిగా నిలిచిందని పేర్కొన్నారు.

# రైతులకు విత్తనాలు ఎరువుల కొరత లేకుండా చూడండి

**రంగారెడ్డి జిల్లా 27మే (తెలంగాణ గీతం )** రైతులకు విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా చూడాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశించారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి, వాన కాల పంటల సాగుపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రుతు పవనాలు ముందుగానే రాష్ట్రానికి రావడంతో రైతులు వ్యవసాయం చేయుటకు అవసరమైన ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ సూచించారు. వర్షాల కారణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని టార్ఫలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. నకిలీ విత్తనాల బారిన పడకుండా రైతులకు అవగాహన కల్పించాలని, రైతులకు విత్తనాలు ఎరువులు అవసరమైన మేరకు అందుబాటులో ఉండే విధంగా ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూడాలని సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. జిల్లాలో ఎక్కడైనా నకిలీ విత్తనాలు అమ్మితే అమ్మిన వారిపై పిడి ఆక్ట్ కింద కేసును నమోదు చేయడం జరుగుతుందని కలెక్టర్ సూచించారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్ష చేస్తూ మండల స్థాయిలో ధరల మానిటరింగ్ కమిటీని

ఏర్పాటు చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండ్ ప్రక్రియ పూర్తి అయ్యే విధంగా చూడాలని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ పక్కాగా జరిగేలా క్షేత్రస్థాయిలో అధికారులు పని చేయాలని, అధికారులు ఎప్పటి కప్పుడు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేస్తూ ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. భూభారతి చట్టంపై మాట్లాడుతూ జూన్ 3వ తేది నుండి 20వ తేదీ వరకు నిర్వహించే రెవెన్యూ సదస్సులకు గ్రామాల వారిగా ప్రణాళికను బుధవారం లోగా సిద్ధం చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, ఆర్డీవోలు చంద్రకళ, సరిత,వెంకట్ రెడ్డి, అనంత్ రెడ్డి, పిడి హౌసింగ్ హనుమంతు నాయక్, వ్యవసాయ శాఖ అధికారి నరసింహ, సివిల్ సప్లై అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూముల ధరల పెంపునకు రంగం సిద్ధం

- 50 నుంచి 60 శాతం పెంపునకు ప్రతిపాదనలు
- రిజిస్ట్రేషన్ చార్జీలు సైతం 2 నుంచి 3 శాతం పెంచేందుకు నిర్ణయం
- మార్కెట్ వాల్యూ రివిజన్ కమిటీ ప్రతిపాదనలకు సర్కార్ ఓకే
- జూన్ చివర్లో అందుబాటులోకి రానున్న కొత్త ధరలు
- ప్రభుత్వానికి అదనంగా రూ.10 వేల కోట్ల ఆదాయం

**తెలంగాణ గీతం బ్యూరో – హైదరాబాద్:** ఏడాది కాలంగా వాయిదా పడుతూ వస్తున్న భూముల ధరల పెంపునకు రంగం సిద్ధమైంది. గతేడాది ఆగస్టు ఒకటి నుంచి ధరలు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించినా, రిజిస్ట్రేషన్ల శాఖలో భారీగా బదిలీలు జరగడం, హైడ్రా కూల్చివేతల పరిణామాల నేపథ్యంలో వెనకడుగు వేసింది. రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ, వ్యవసాయేతర భూముల విలువ పెంపుపై సర్కార్ సూచనలకనుగుణంగా మార్కెట్ వాల్యూ రివిజన్ కమిటీలు సగటున 50 నుంచి 60 శాతం పెంపునకు 2024లోనే ప్రతిపాదనలు సిద్ధం చేశాయి. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయం లో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖపై జరిగిన సమీక్షలో రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి రేట్ల పెంపునకు గ్రీన్ సిగల్ ఇచ్చినట్టు సమాచారం. సర్కార్ ఆదేశాలకనుగుణంగా జూన్ చివరి వరకు భూముల ధరలతో పాటు, రిజిస్ట్రేషన్ ఫీజును సైతం పెంచాలని అధికారులు కసరత్తు చేస్తున్నారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత 2021 జులైలో ఒక సారి, 2022 ఫిబ్రవరిలో రెండోసారి భూములు, భవనాల మార్కెట్ ధరలను ప్రభుత్వం పెద్ద ఎత్తున పెంచింది. రాష్ట్రం ఏర్పడక ముందున్న ధరలతోపాటు రెండు సార్లు పెంచిన సగటుతో పోల్చితే వ్యవసాయ భూముల ధరలు గరిష్టంగా 150 శాతం పెరగగా, స్థిరాస్తి భూముల ధరలు వంద శాతం, అపార్ట్‌మెంట్ ధరలు 50 నుంచి 80 శాతం వరకు పెరిగాయి. ఫలితంగా సర్కార్‌కు పెద్ద మొత్తంలో ఆదాయం వచ్చింది. 2020–21 ఆర్థిక సంవత్సరంలో రూ.5,243.28 కోట్లుగా ఉన్న ఆదాయం రూ.7,000 కోట్లకుపైగా పెరిగి 2021–22 ఏడాదిలో రూ.12,372.73 కోట్లకు చేరింది. అనంతరం 2022లో రెండోసారి పెంచిన భూముల ధరలతో రూ.3,000 కోట్ల వరకు ఖజానాకు అదనపు ఆదాయం వచ్చింది. వాస్తవానికి ప్రతి ఏడాది మార్కెట్ ధరలు సమీక్షించి సవరించేందుకు ప్రభుత్వానికి అధికారం ఉంది. కాని గత సర్కార్ ఆ పని చేయలేదు. ఫలితంగా మార్కెట్లో పెరుగుతున్న ధరలకు సర్కార్ నిర్ణయించిన ధరలకు మధ్య వ్యత్యాసం క్రమంగా పెరుగుతూ వస్తున్నది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా అధికారం చేపట్టిన తర్వాత 2024లో భూముల ధరలను పెంచాలని నిర్ణయించింది. అందుకనుగుణంగా మార్కెట్ వాల్యూ రివిజన్ కమిటీలను ఏర్పాటు చేసింది. ఆర్డీవో చైర్మెన్‌గా, సబ్ రిజిస్ట్రార్ కన్వీనర్‌గా ఐదుగురు సభ్యులతో ఏర్పాటైన కమిటీలు క్షేత్రస్థాయిలో రాష్ట్రమంతా పర్యటించి భూముల విలువ పెంపు ప్రతిపాదనలు సిద్ధం చేశాయి. జూన్ 2024లో పెంపుపై తయారు చేసిన ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదించింది. ఆగస్టు 1 నుంచే పెంచాలని నిర్ణయించినా రిజిస్ట్రేషన్ల శాఖలో భారీగా బదిలీలు జరగడం, హైడ్రా కూల్చివేతల పరిణామాల నేపథ్యంలో ఏడాదిగా వాయిదా పడుతూ వస్తోంది. రిజిస్ట్రేషన్ల శాఖకు 2023–24లో రూ. 14,558 కోట్లు, 2024–25లో రూ.14,307 కోట్లు మాత్రమే వచ్చింది. అంటే గతేడాది కంటే రూ.251 కోట్ల ఆదాయం తగ్గిందన్నమాట. ఆ శాఖ పెట్టుకున్న లక్ష్యం తో చూస్తే మాత్రం దాదాపు రూ.4 వేల కోట్ల రాబడి పడిపో యింది. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రధాన ఆదాయ వనరులుగా ఉన్న లిక్కర్, రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం గతేడాది కంటే తగ్గ డం పట్ల అధికారులు ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమం లో భూముల, ధరలతో పాటు రిజిస్ట్రేషన్ల ఫీజును సైతం ఒకే సారి పెంచాలని నిర్ణయించినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో జూన్ చివరి వారంలో పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది.

**రిజిస్ట్రేషన్ ఫీజు సైతం..**

రాష్ట్రంలో భూముల ధరలతోపాటు స్టాంపులు రిజిస్ట్రేషన్ ఫీజును 2 నుంచి 3 శాతం పెంచాలని సర్కార్ నిర్ణయించింది. బీఆర్ఎస్ సర్కార్ భూముల ధరలతో పాటు రిజిస్ట్రేషన్ ఫీజును 2021లో పెంచింది. నాలుగు శాతం ఉన్న ఫీజును 5.5 శాతానికి పెంచారు. అనంతరం మరోసారి 2 శాతం పెంచారు. ప్రస్తుతం రిజిస్ట్రేషన్ ఫీజు మొత్తంగా 7.5 శాతానికి చేరుకుంది. ఇందులో 5.5 శాతం స్టాంప్ డ్యూటీ కాగా, 0.5 శాతం ట్రాన్స్‌ఫర్ డ్యూటీ, 1.5 శాతం రిజిస్ట్రేషన్ చార్జీల రూపంలో వసూలు చేస్తున్నారు. 2021లో భూముల ధరలతో పాటు రిజిస్ట్రేషన్ చార్జీలను కూడా పెంచారు. అదే పద్ధతిని ప్రస్తుతం అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నది.

**అదనంగా రూ.10 వేల కోట్ల ఆదాయం**

తెలంగాణ ఏర్పడ్డ తర్వాత 2015–16లో రూ. 3,105, 2016–17లో రూ3,821.66 కోట్ల ఆదాయం వచ్చింది. ఆ తర్వాత 2019–20 వరకు వరు సగా ఏటా వెయ్యి కోట్ల వరకు పెరిగి రూ.6,671.05 కోట్లకు చేరింది. అయితే ఆ మరుసటి ఏడాది 2020–21లో దాదాపు రూ.1300 కోట్లు తగ్గిం ది. దాంతో అప్పటి సర్కార్ భూముల ధరలతో పాటు రిజిస్ట్రేషన్ ఫీజును పెంచిం ది. ఫలితంగా 2021–22లో 12,372.73 కోట్లకు చేరింది. ఆ తర్వాత రెండేండ్లు మరో రూ. రెండు వేల కోట్ల పెరుగుదలను నమోదు చేసి 2023–24లో రూ. 14,558 కోట్లు, 2024–25లో రూ.14,307 కోట్లు మాత్రమే వచ్చింది. అంటే గతేడాది కంటే రూ.251 కోట్ల ఆదాయం తగ్గింది. ప్రభుత్వం తాజాగా నిర్ణయించిన భూముల ధరలతో పాటు రిజిస్ట్రేషన్ చార్జీల పెంపుతో ప్రభుత్వానికి అదనంగా రూ.10 వేల కోట్ల వరకు ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నారు. మొత్తంగా 2025–26 ఆర్థిక సంవత్సరంలో రూ.25 వేల కోట్ల బెంచ్ మార్క్ చేరుకోవాలని సర్కార్ లక్ష్యంగా నిర్ణయించింది.

## ఐఏఎస్ అధికారి అంటూ కిలాడి డబ్బులు వసూల్




**నల్గొండ జిల్లా 27మే (తెలంగాణ గీతం )**నేను ఐఏఎస్ అధికారిని అంటూ యువకుల వద్ద డబ్బులు వసూళ్లు చేస్తున్న ఓ కిలాడి లేడీ ఆరెస్ట్ చేసిన పోలీసులు పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం... డాక్టర్ ప్రత్యూష ఐఏఎస్‌గా చలామణీ అవుతూ యువకులను మోసం చేసి డబ్బులు వసూలు చేస్తున్న కిలాడి లేడీ సరిత అలియాస్ (ప్రత్యూష)ను అరెస్టు చేసిన పోలీసులు.నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం లావుడి తండాకు చెందిన సరిత అలియాస్ ప్రత్యూష విద్యార్థిని ముసుగులో హాస్టల్లో ఉంటూ తోటి యువతుల సెల్ ఫోన్లు, నగదు దొంగలించేది. కొంతకాలంగా డబ్బున్న వారిని టార్గెట్ చేస్తూ తాను డాక్టర్, ఐఏఎస్, డీఎస్పీ కూతురు అంటూ రకరకాల పదవులను వాడుకొని యువకులను మోసం చేస్తున్న సరిత ఏడాది క్రితం ఒక వైద్యుడిని బెదిరించి రూ.5 లక్షలు వసూలు చేసిన సరిత,మరో యువకుడిని డబ్బు ఇవ్వకపోతే చంపేస్తానని బెదిరించి మరీ డబ్బులు వసూలు చేసిన సరిత.మూడు రోజుల క్రితం డైల్ 100 ద్వారా పోలీసులకు ఫోన్ చేసి తాను డీఎస్పీ సతీమణిని అంటూ ఒకసారి, యువతి హత్య జరిగిందని మరోసారి పోలీసులను ఆటపట్టించిన సరిత,సరిత పైన చైతన్యపురి, ఉప్పల్, నల్గొండ టూ టౌన్, మిర్యాలగూడ వన్ టౌన్, నార్కెట్పల్లి, నల్గొండ పోలీస్ స్టేషన్లలో చోరీ కేసులు నమోదు చేసిన పోలీసులు.రెండు రోజుల క్రితం ఒక చోరీ కేసులో సరితను అరెస్టు చేయగా, వాస్తవాలు బయటపడడంతో రిమాండ్‌కు తరలించిన పోలీసులు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారం టీడబ్ల్యూజేఎఫ్ తోనే సాధ్యం

**చేవెళ్ల 27మే (తెలంగాణ గీతం )** రాష్ట్రంలో పనిచేసే జర్నలీస్టుల సమస్య పరిష్కారం కోసం టీడబ్ల్యూజే ఎఫ్ నిరంతరం పనిచేస్తుందని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మైల సైదులు అన్నారు. సమస్యల పరిష్కారం కూడా తమ సంఘంతోనే సాధ్యమైతుందన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ చేవెళ్ల నియోజకవర్గం కమిటీ ఎన్నిక మొయినాబాద్ మండలం బకారంలోని డ్రీమ్ వాల్యూ రిసార్ట్ లో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. రిపోర్టర్ బాధ్యతాయుతంగా పనిచేసేందుకు క్రమక్రమంగా భవిష్యత్తు ప్రణాళికలు నిర్వహిస్తామని తెలిపారు. నియోజకవర్గంలోని ఏ రిపోర్టర్ కు సమస్యలు వచ్చిన తక్షణమే స్పందించి ముందుంటామని హామీ ఇచ్చారు. పారదర్శకంగా కమిటీ పనిచేయాలని సూచించారు. పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని మన సంఘం బలంగా నమ్ముతుందని అన్నారు. ఈ పోరాటాలకు మనమంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నేషనల్ కమిటీ సభ్యులు బి. దేవేందర్, జిల్లా కమిటీ నాయకులు నర్సింహారెడ్డి, సీనియర్ జర్నలిస్టులు, జిల్లా నాయకులు సూర్య బ్యూరో చీఫ్ గణేష్, దిశ బ్యూరో చీఫ్ సురేష్, ఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ శ్రీనివాస్ చారి, నాయకులు సుదర్శన్, బచ్చన్న, నరసింహ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రామోజీ ఫిల్మ్ సిటీ ఇంటి స్థలాల సమస్యను త్వరగా పరిష్కరించాలి

**ఇంటి స్థలాల పోరాట కమిటీ కన్వీనర్ పి జగన్ డిమాండ్**

**ఇబ్రహీంపట్నం 27మే (తెలంగాణ గీతం )** రామోజీ ఫిలిం సిటీ ఇంటి స్థలాల పోరాట కమిటీ పోల్కంపల్లి గ్రామ కమిటీ సమావేశంను పోల్కంపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు చెర్కూరి నరసింహ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రామోజీ ఫిల్మ్‌సిటిలో నిరుపేద ప్రజలకు ఇస్తానన్న ఇండ్ల స్థలాలను త్వరగా ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని ఆయన కొరారు. ఈ కార్యక్రమంలో ఏ.నరసింహ, సీనియర్ నాయకులు గూడెం అశోక్, కే.ఇస్తారి,పోరాట కమిటీ నాయకులు సిహెచ్ బాలరాజ్, కే జ్యోతి, యాదయ్య, జంగయ్య, కే.ధనంజీ,యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రులు, అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ 27మే (తెలంగాణ గీతం )** ఈసారి 15 రోజుల ముందే రుతుపవనాలు వచ్చాయి గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి అత్యధికంగా 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగింది ఇప్పటివరకు 90 శాతం ధాన్యం సేకరణ పూర్తయింది. ఈ సందర్భంగా అధికారులు, కలెక్టర్లను నేను అభినందిస్తున్నా రుతుపవనాలు ముందుగా రావడంతో మిగతా ధాన్యం సేకరించడం ఇబ్బందిగా మారింది ధాన్యం కొనుగోలు చేసి ఇప్పటి వరకు రైతులకు రూ. 12184 కోట్లు చెల్లించాం గతంలో ఎప్పుడూ లేని విధంగా ధాన్యం సేకరించిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నాం చేసిన మంచి పనిని చెప్పుకోకపోవడం వల్లే చిన్న చిన్న సంఘటనలు ప్రచారంలోకి వస్తున్నాయి. కొన్నిచోట్ల రాజకీయ ప్రేరేపిత సంఘటనలు జరుగుతున్నాయి అనారోగ్యంతో రైతు చనిపోతే ధాన్యం కొనుగోలు వల్లనే అని దుష్ప్రచారం చేశారు. కలెక్టర్లు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు వివరాలను వెల్లడించాలి కలెక్టర్లు ప్రో యాక్టివ్ గా ఉండాలి వైఫల్యాలు ఉంటే సరిదిద్దుకోవాలి.. తప్పుడు ప్రచారం చేస్తే వివ ఇవ్వండి చిన్న చిన్న సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరించండి ఒక్క నిముషం వృధా చేయొద్దు.. నిర్లక్ష్యం వహించొద్దు అవసరమైతే లోకల్ గోడౌన్స్ హైర్ చేయండి. మిల్లర్లు, దళారులు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకోండి ఈసారి 29 శాతం వర్షపాతం అధికంగా ఉంది సీజన్ ముందు రావడంతో వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి రైతులకు విత్తనాలు, ఎరువులు సిద్ధంగా ఉన్నాయి. పంటల వివరాలు, స్థానిక అవసరాలను గుర్తించి రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలి నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి అవసరమైతే అలాంటి వారిపై పీడీ యాక్ట్ పెట్టండి నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలి కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలి జిల్లాలవారిగా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియమించుకోండి భూభారతి పేద రైతులకు చుట్టం భూభారతిపై అవగాహన సదస్సులు నిర్వహించాలి. భూభారతి చట్టాన్ని ప్రజలకు చేరువ చేయండి జూన్ 3 నుంచి 20 వరకు మూడో దశ రెవెన్యూ సదస్సులు నిర్వహించాలి ఇందిరమ్మ ఇండ్లు చాలా కీలకం క్షేత్రస్థాయిలో బాగా జరగాలంటే అది కలెక్టర్ల చేతిలోనే ఉంది మండలస్థాయిలో ధరల నియంత్రణ కమిటీ వేయాలి మేస్త్రీ చార్జీలు, క్రషర్ ధరలను పర్యవేక్షించాలి ఉచిత ఇసుక కూపన్లు సకాలంలో సరఫరా చేయాలి ఇటుక తయారీ, సెంట్రింగ్ యూనిట్స్

ఏర్పాటుకు రుణాలు అందించండి క్షేత్ర స్థాయిలో ప్రాక్టికల్ సమస్యలను గుర్తించి పరిష్కరించాలి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీని వినియోగించుకోవాలి 29, 30 తేదీల్లో జిల్లాల ఇంచార్జ్ మంత్రులు సంబంధిత జిల్లాల్లో పర్యటించాలి జూన్ 1 నాటికి పూర్తి నివేదిక అందించాలి జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని జిల్లాల్లో ఘనంగా నిర్వహించాలి.